TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...


మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...


నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 220 | బుధవారం 16-04-2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

# పార్టీ గీత దాటితే

## ఊరుకునేది లేదు: సీఎం రేవంత్‌రెడ్డి





- పార్టీ శాసనసభా పక్షం సమావేశం శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగింది
- సమావేశంలో నాలుగు కీలక అంశాలపై చర్చ జరిగింది
- పార్టీకి వ్యతిరేకంగా ప్రవర్తించిన ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ హెచ్చరించారు
- "పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు"
- మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠాన నిర్ణయమే ఫైనల్

హైదరాబాద్: పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం(సీఎల్పీ) సమావేశం జరిగింది. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన ఈ భేటీలో.. ప్రధానంగా నాలుగు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. "పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. పేజి 2లో

## త్వరలో ఆర్టీసీలో 3,038 పోస్టుల భర్తీ: ఎండీ సజ్జనార్



2లో

## 'బెంగాల్ మండిపోతుంటే.. మౌనమా!'.. దీదీపై యోగి ధ్వజం



2లో

ఒకవైపు బెంగాల్ మండిపోతుంటే.. సీఎం బెనర్జీ మౌనంగా ఉన్నారని, పైగా నిరసనకారులను శాంతిదూతలుగా పేర్కొంటున్నారని విమర్శించారు.

## భూముల అమ్మకంలో భారాసతో కాంగ్రెస్ పోటీ: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



తెలంగాణలో భూములు, మద్యం విక్రయాలు, అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు.

హైదరాబాద్: తెలంగాణలో భూములు, మద్యం విక్రయాలు, అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. భూముల అమ్మకంలో భారాసతో కాంగ్రెస్ పోటీపడుతోందన్నారు. పేజి 2లో

## కేసీఆర్ సూచనతోనే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలు

కాంగ్రెస్ పార్టీకి, ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజలు మద్దతిచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీకి, ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజలు మద్దతిచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలని పలువురు కోరుతున్నారంటూ భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వారం నుంచే అధికార దాహంతో కూల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పేజి 2లో

## గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్: మంత్రి శ్రీధర్‌బాబు





హైదరాబాద్: గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. పేజి 2లో

## పార్టీ మారుతున్నారా?.. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఏమన్నారంటే..

పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ, సీనియర్ నేత జీవన్‌రెడ్డి స్పందించారు.



2లో

## నాలుగు అంశాలపై చర్చ.. కొనసాగుతున్న సీఎల్పీ భేటీ



2లో

## చాక్లెట్ కోసం వెళ్లి.. మృత్యు ఒడికి చేరిన బాలుడు

ఎంతో ఆశతో చాక్లెట్ కొనుక్కుందామని బయటకి వెళ్లిన బాలుడిని లారీ రూపంలో మృత్యువు కబళించింది.



2లో

# సంపాదకీయం

## ట్రంప్ సుంకాల దూకుడు

మనం తీసుకునే మేథోపరమైన వైఖరి సరైనది అయితే సరిపోదు. అటువంటి వైఖరి తీసుకోవడానికి సరైన కారణాలు కూడా చూపాలి. ఇప్పుడు ట్రంప్ చాలా దూకుడుగా ఎడా పెడా సుంకాలు విధించడాన్ని దాదాపు ప్రపంచం అంతా ఖండిస్తోంది. ఈ ఖండన సరైనదే అయినా చాలా మంది పొరపాటు కారణాలతో ట్రంప్ విధానాన్ని ఖండిస్తున్నారు. అంతర్జాతీయ వాణిజ్యంపై ఎటువంటి ఆంక్షలూ ఉండకూడదన్న దృక్పథం నుండి ట్రంప్‌ను ఖండిస్తున్నవారు అత్యధికంగా ఉన్నారు. అటువంటి స్వేచ్ఛావాణిజ్య సూత్రానికి విరుద్ధంగా ట్రంప్ చాలా మూర?ంగా, అసహ్యంగా వ్యవహరిస్తున్నాడని వారంతా అతడిని తిట్టిపోస్తున్నారు. ఒక విధంగా ట్రంప్ విమర్శకుల్లో చాలా ఎక్కువమంది డేవిడ్ రికార్డో కాలం నుండీ మనకు వారసత్వంగా అందించిన స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతాన్ని వంటపట్టించుకుని ఆ ప్రాతిపదికన ట్రంప్‌ను విమర్శిస్తున్నారు. ఈ వాదన మాత్రం పూర్తిగా తప్పు.

స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతం 'సే' ప్రతిపాదించిన సూత్రం మీద ఆధారపడి రూపొందింది. ఆ సూత్రం ప్రకారం పెట్టుబడిదారీ వ్యవస్థలో ఎప్పుడూ డిమాండ్‌కి కొరత ఉండదు. అంటే ఎంత విలువగల సరుకు మార్కెట్లోకి వస్తుందో అంత కొనుగోలు శక్తి, సరుకుల అవసరం వినియోగదారుల వద్ద ఉంటాయి అని ఆ సూత్రం చెప్తుంది. ఇది బొత్తిగా అర్థం లేని సూత్రం అని చెప్పడానికి పెద్ద వివరణ ఏమీ అవసరం లేదు. పెట్టుబడిదారీ మార్కెట్‌లో మొత్తంగా చూసుకున్నప్పుడు సరుకుల సరఫరా కన్నా వాటి వినిమయం ఎప్పుడూ తక్కువగానే ఉంటుంది. అందుకే పెట్టుబడిదారుల నడుమ తీవ్రమైన పోటీ నెలకొని వుంటుంది. స్వేచ్ఛా వ్యాపారం గాని, సుంకాల విధింపు ద్వారా దానిని నియంత్రించడం కాని మార్కెట్‌లో ఎక్కువ భాగం కొన్ని దేశాలు మాత్రం చేజిక్కించుకోడానికే అమలౌతాయి. కొన్ని దేశాలకు ఎక్కువ మార్కెట్ వాటా దక్కడం అంటే మరికొన్ని దేశాలకు దక్కవలసిన వాటా దక్కకుండా పోవడం అన్నమాట. స్వేచ్ఛా వ్యాపారం అనేది అన్ని దేశాలకూ ఒకే మోతాదులో లాభదాయకంగా ఉండదు. తన దేశానికి ఇబ్బందిగా ఉన్నప్పుడు స్వేచ్ఛా వ్యాపార సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడంటూ ట్రంప్‌ను విమర్శించడం అంటే తప్పుడు కారణాల ప్రాతిపదికన విమర్శించడమే అవుతుంది.

అభ్యుదయకర స్వభావంగల కొందరు మేథావులు ట్రంప్ విధానాన్ని వేరే కారణాలను చూపి విమర్శిస్తున్నారు. ఒకపక్క మూడవ ప్రపంచ దేశాలన్నీ స్వేచ్ఛా వాణిజ్యాన్ని అనుసరించేలా ఒత్తిడి చేస్తూ మరోపక్క బలమైన పెట్టుబడిదారీ దేశంగా ఉన్న అమెరికా తన వరకూ మాత్రం అధిక సుంకాలను విధించడం అనేది ఒక సామ్రాజ్యవాద ఆధిపత్య లక్షణం అని వారు విమర్శిస్తున్నారు. ఇలా అమెరికా విధించే అధిక సుంకాల వలన మూడవ ప్రపంచ దేశాల నుండి అమెరికాకు ఎగుమతులు తగ్గిపోతాయని, అప్పుడు ఆ దేశాలలో నిరుద్యోగం పెరుగుతుందని, అమెరికాలో నిరుద్యోగాన్ని తగ్గించడం కోసం మూడవ ప్రపంచ దేశాలకు ఆ నిరుద్యోగాన్ని ట్రంప్ ఎగుమతి చేస్తున్నాడని వారు విమర్శిస్తున్నారు. తక్షణ పరిస్థితుల్లో ఈ వాదన వర్తించేదే అయినా ఇది సామ్రాజ్యవాదపు ప్రధాన ధోరణిని సూచించడం లేదు. వలస విధానం చివరి దశలో వలస దేశాల మీద స్వేచ్ఛా వాణిజ్య విధానాన్ని సామ్రాజ్యవాదులు రుద్దారు. అయితే అప్పుడు ప్రధాన సామ్రాజ్యవాద దేశంగా ఉన్న బ్రిటన్ కూడా స్వేచ్ఛా వాణిజ్య విధానాన్ని అమలు చేసింది. ఇండియా, చైనా వంటి దేశాలలోకి తన పారిశ్రామిక ఉత్పత్తులను విరజిమ్మింది. దానివలన ఇండియాలో, చైనాలో ఉన్న చేతివృత్తులు, చిన్న ఉత్పత్తిదారులు చితికిపోయారు. మొదటి ప్రపంచ యుద్ధానికి, రెండో ప్రపంచ యుద్ధానికి మధ్య కాలంలో మహా మాంద్యం తలెత్తిన నేపథ్యంలో లాటిన్ అమెరికా దేశాల్లో ఒక కొత్త రాజకీయ వెల్లువ పెల్లుబికింది. అక్కడి దేశాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అవన్నీ తమ దేశాలను విదేశీ సరుకుల తాకిడి నుండి రక్షించుకోడానికి విదేశీ సరుకుల మీద అధిక సుంకాలను విధించి తమ తమ దేశాలలో పరిశ్రమలు బలపడడానికి తోడ్పడ్డాయి. అయిష్టంగానైనా, భారతదేశంలో కూడా అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం విదేశీ సరుకుల దిగుమతులపై అదనపు సుంకాలను విధించింది. దేశంలో అప్పుడప్పుడే తలెత్తుతున్న పరిశ్రమలకు రక్షణ కావాలన్న వాదనను చూపించి ఆ అదనపు సుంకాలను విధించింది. ఆ క్రమంలో దేశీయంగా పెట్టుబడిదారీ వర్గం కొంత నిలదొక్కుకోడానికి అవకాశం వచ్చింది. అందుచేత సామ్రాజ్యవాదం అన్ని సందర్భాలలోనూ తయ దేశీయ మార్కెట్‌ను రక్షించుకోవడమే ప్రధానంగా ఎంచుకుందని చెప్పలేం. అలాగే వలస దేశాలపై, లేదా మూడవ ప్రపంచ దేశాలపై స్వేచ్ఛా వాణిజ్య విధానాన్ని అన్ని కాలాల్లోనూ బలవంతంగా రుద్దిందని కూడా చెప్పలేం. సామ్రాజ్యవాదం అనుసరించిన వాణిజ్య విధానం ఆ యా కాలాల్లోని నిర్దిష్ట పరిస్థితులను బట్టి ఉండేది. ఇటీవల కాలంలో మూడవ ప్రపంచ దేశాల్లో తమ ఫ్యాక్టరీలను పెట్టడానికి బహుళజాతి కంపెనీలు సుముఖత చూపించాయి. దానికి కారణం ఇక్కడ ఉన్న చౌక కార్మిక శక్తిని కొల్లగొట్టి తమ లాభాలను బాగా పెంచుకోవాలన్న వాళ్ళ లక్ష్యమే. దాని వలన మూడవ ప్రపంచ దేశాల్లో అదనంగా ఉపాధి కల్పన జరిగిందే తప్ప సంపన్న దేశాల నుండి నిరుద్యోగం ఇక్కడికేమీ ఎగుమతి కాలేదు కదా? ఈ కాలంలో స్వేచ్ఛా వాణిజ్యం అమలులో ఉంది. స్వేచ్ఛా వాణిజ్యం అమలైతే మన దేశానికి పెట్టుబడులు వస్తాయని, దాని వలన అదనంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రచారం చేయడం ద్వారా ఇండియా వంటి దేశాలలో నయా ఉదారవాద విధానాలను ఆమోదింపజేశారు. ఇప్పుడు ట్రంప్ స్వేచ్ఛా వాణిజ్యానికి అడ్డుకట్ట వేయడానికి పూనుకున్నాడు.

ట్రంప్ ఇప్పుడు చేపడుతున్న రక్షణాత్మక చర్యలు మూడవ ప్రపంచ దేశాల నుండి, ముఖ్యంగా చైనా నుండి ఉపాధి అవకాశాలను తన దేశానికి లాక్కుందామన్న లక్ష్యంతో మాత్రమే చేపడుతున్నవి కావు. ఇప్పుడు చైనాతో అమెరికా వాణిజ్య లోటు చాలా హెచ్చు స్థాయిలో ఉంది. దాని వలన అమెరికా ప్రపంచంలోకెల్లా అత్యధిక రుణగ్రస్త దేశంగా నిలిచింది. ఇప్పుడు చైనా నుండి దిగుమతులను అధిక సుంకాల ద్వారా నిరోధిస్తే దాని ఫలితంగా వాణిజ్య లోటు తగ్గుతుందని ట్రంప్ ఆశ పడుతున్నాడు.

అయితే ఇక్కడ ఒక వైరుధ్యాన్ని సాధారణంగా పట్టించుకోవడం లేదు. సామ్రాజ్యవాద దేశాల కూటమికి నాయకత్వ స్థానంలో ఉండే దేశం సాధారణంగా తక్కిన దేశాలతో వాణిజ్య లోటును కొనసాగించడం పరిపాటి. ఆ యా దేశాల ఆకాంక్షలను సర్దుబాటు చేయడానికి వాటి నుండి అధికంగా దిగుమతులను అనుమతించడం, దాని వలన తన వాణిజ్య లోటు పెరగడం జరుగుతుంది. మొదటి ప్రపంచ యుద్ధానికి పూర్వ కాలంలో సామ్రాజ్యవాద శిబిరానికి నాయకత్వ స్థానంలో బ్రిటన్ ఉండేది. అప్పుడు తక్కిన యూరోపియన్ దేశాలతోను, అమెరికాతోను బ్రిటన్‌కు వాణిజ్య లోటు నిరంతరం కొనసాగేది. ఆ దేశాల కోర్కెలను నెరవేర్చడం ద్వారా బ్రిటన్ తన నాయకత్వ స్థానాన్ని పదిలం చేసుకునేది.

అయితే ఈ వాణిజ్య లోటు కారణంగా బ్రిటన్ ఏనాడూ రుణగ్రస్త దేశంగా అయిపోలేదు. పైగా ఇతర దేశాలకు రుణాలను ఇచ్చే దేశంగా, పెట్టుబడులను ఇతర దేశాలలో పెట్టే దేశంగా ఉండేది. ముఖ్యంగా ఏ యే దేశాల నుండి తనకు ఎక్కువగా సరుకులు వచ్చేవో, ఆ దేశాలలోనే ఎక్కువ పెట్టుబడులు పెడుతూ వుండేది. దీనికి కారణం బ్రిటన్ తన వలస దేశాలన్నింటి నుండి వాటి వాటి ఎగుమతుల ఆదాయాలను తాను చేజిక్కించుకునేది.

## త్వరలో ఆర్టీసీలో 3,038 పోస్టుల భర్తీ: ఎండీ సజ్జనార్

మొదటిపేజీ తరువాయి

: తెలంగాణ ఆర్టీసీలో 3,038 పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్లు సంస్థ వైస్ ఛైర్మన్, ఎండీ సజ్జనార్ తెలిపారు. ఇందుకు ప్రభుత్వం నుంచి అనుమతి కూడా వచ్చిందని, వీటి భర్తీ అనంతరం కార్మికులు, ఉద్యోగులపై పనిభారం తగ్గుతుందని చెప్పారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్‌లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. "కొత్తగా భర్తీ చేయనున్న పోస్టులకు ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తాం. సంస్థలోని ఉద్యోగులు, సిబ్బంది సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉంది. కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, రాజశేఖర్, ఖుస్రోషా ఖాన్, వెంకన్న, జాయింట్ డైరెక్టర్లు నర్మద, ఉషాదేవి, రంగారెడ్డి జిల్లా రీజినల్ మేనేజర్ శ్రీలత, ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నేతలు పాల్గొన్నారు.ం

## నాలుగు అంశాలపై చర్చ.. కొనసాగుతున్న సీఎల్పీ భేటీ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ శాసనసభా పక్షం(సీఎల్పీ) సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కొనసాగుతోంది. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరుగుతున్న ఈ భేటీలో.. ప్రధానంగా నాలుగు అంశాలపై చర్చ జరుగుతోంది. భూభారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళు ్లు, ఎస్సీ వర్గీకరణ అంశాలతోపాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విషయంపై నేతలు చర్చిస్తున్నారు. ఎమ్మెల్యేల అభిప్రాయాలు, సలహాలను ఈ భేటీలో తీసుకోనున్నారు. ఈ భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు.

## 'బెంగాల్ మండిపోతుంటే.. మౌనమా!'.. దీదీపై యోగి ధ్వజం

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ సవరణ చట్టానికి నిరసనగా రాష్ట్రంలో హింస చెలరేగుతున్నా మమత తనకు ఏమీ పట్టనట్టుగా ఉన్నారని అన్నారు. గత వారం రోజులుగా ముర్షిదాబాద్ మంటల్లో మండిపోతుంటే.. సీఎం మౌనంగా ఉన్నారని విమర్శించారు. లౌకికవాదం పేరుతో రాష్ట్రంలో అల్లర్లను సృష్టించేవారికి ఆమె పూర్తి స్వేచ్ఛను ఇచ్చి.. చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ఇటువంటి అరాచకాలను అదుపులో ఉంచాల్సి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉంటుందని అన్నారు.

ఆందోళనకారులను ఆమె శాంతిదూతలుగా భావిస్తారని..కానీ హింసకు అలవాటుపడిన వారు ఆమె మాటలను కూడా లెక్క చేయరని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడుతున్నామని చెప్పుకునే ప్రతిపక్ష కాంగ్రెస్, సమాజ్‌వాదీ నేతలు బెంగాల్లో ఇంత విధ్వంసం జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి భద్రత బెంగాల్‌కు భద్రతా దళాలను పంపినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్‌లో చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తం అవడంపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఆందోళన వ్యక్తం చేశారు. నిరసనల పేరిట సీఎం మమతా బెనర్జే హింసను ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటు ఆమోదించిన చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోమని దీదీ చెప్పారని గుర్తుచేశారు.

వక్ఫ్ చట్టం గతవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు కేంద్ర మైనారిటీ వ్యవహారాలశాఖ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో శనివారం బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి.. రోడ్లను దిగ్బంధించారు. ఘర్షణల్లో ముగ్గురు మృతిచెందగా.. 110 మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. దీనిపై మమత మాట్లాడుతూ..ఈ చట్టాన్ని బెంగాల్‌లో అమలు చేయబోమని పునరుద్ఘాటించారు. అయితే ఈ హింసలో ఉగ్రసంస్థల హస్తం ఉందని..వారే యువకులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడేలా చేస్తున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి.

## చాక్లెట్ కోసం వెళ్లి.. మృత్యు ఒడికి చేరిన బాలుడు

మొదటిపేజీ తరువాయి

చెన్నారావుపేట: ఎంతో ఆశతో చాక్లెట్ కొనుక్కుందామని బయటకి వెళ్లిన బాలుడిని లారీ రూపంలో మృత్యువు కబళించింది. ఈ విషాద ఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పుల్లయ్యబోడుతండాలో చోటు చేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన వెంకన్న, జ్యోతి దంపతుల కుమారుడు అనిల్ అయోధ్యపురం ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. మంగళవారం పాఠశాల నుంచి వచ్చి ఇంట్లో కొద్దిసేపు ఆడుకున్నాడు.

ఆ తర్వాత చాక్లెట్ కోసం కొద్ది దూరంలో ఉన్న దుకాణానికి వెళ్తుండగా.. అటువైపుగా వచ్చిన టిప్పర్ అతడిని ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అది గమనించిన తండా వాసులు డ్రైవర్‌పై దాడి చేశారు. ప్రమాద సమయంలో డ్రైవర్ మద్యం సేవించి ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలికి చేరుకున్న చెన్నారావుపేట ఎస్సై రాజేశ్‌రెడ్డి.. గాయపడిన డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఈ ఏడాది సాధారణం కంటే అధిక వర్షపాతం: ఐఎండీ

ఈ ఏడాది రుతుపవన కాలంలో సాధారణం నుంచి అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు ఐఎండీ అంచనా వేసింది.

దిల్లీ: దేశానికి ఈ ఏడాది రుతుపవన కాలం ఆశాజనకంగా కనిపిస్తోంది. భారత్‌లో సాధారణం కన్నా అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం రంగం వాటా 18 శాతం ఉన్నందున.. ఇది రైతులకు శుభవార్త అని నిపుణులు అంటున్నారు.

"జూన్ నుంచి సెప్టెంబరు వరకు దేశంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీర్ఘకాలిక సగటు 87 సెంటీ మీటర్లుగా ఉండగా.. ఈసారి అంతకన్నా ఎక్కువ వర్షపాతం నమోదవుతుంది" అని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మెహపాత్ర వెల్లడించారు. ఈ సారి ఎల్‌నినో లాంటి పరిస్థితి ఏర్పడే అవకాశం లేదని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు.. ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ కూడా ఇటీవల తన నివేదికను విడుదల చేసింది.

శిశువుల అక్రమ రవాణా జరిగితే ఆస్పత్రి లైసెన్స్ రద్దు: సుప్రీం

రాబోయే 'నైరుతి' సీజన్‌లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని వెల్లడించింది. మార్చి వరకు వాతావరణ పరిస్థితులు, పలు అంశాలను విశ్లేషించిన తర్వాత ఈ విషయాన్ని వెల్లడించింది. జూన్ నుంచి సెప్టెంబరు మధ్యకాలంలో దేశంలో సగటున 868.6 మి.మీ వర్షం కురుస్తుందని అంచనా వేస్తోంది. నైరుతి సీజన్ నెమ్మదిగా ప్రారంభమైనా మధ్యలో వర్షాలు వేగం పుంజుకోనున్నాయని పేర్కొంది. పశ్చిమ, దక్షిణ భారతదేశంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

## పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదు" అని సీఎం తేల్చి చెప్పారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. " రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలంగాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలి" అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

### సీఎం రేవంత్‌రెడ్డికి తప్పిన ప్రమాదం

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి త్రుటిలో ప్రమాదం తప్పింది. నోవాటెల్ హోటల్‌లో సమావేశం పూర్తయిన తర్వాత హోటల్‌లో కిందకు వస్తుండగా.. సీఎం ఎక్కిన లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో లిఫ్ట్ మొరాయించింది. ఓవర్ వెయిట్ కారణంగా ఉండాల్సిన ఎత్తు కంటే లోపలికి దిగిపోయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది లిఫ్ట్‌ను ఓపెన్ చేసి వేరే లిఫ్ట్‌లో సీఎంను కిందకు పంపించారు.

## గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి

"దిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. ఆమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జాతీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు" అని శ్రీధర్‌బాబు అన్నారు.

## కేసీఆర్ సూచనతోనే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు.

రాష్ట్రంలో పార్టీలు, మతాలు, కులాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. అర్హులైన అందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే జీవోను విడుదల చేశామన్నారు. "భూభారతి' వచ్చాక కొత్త ప్రభాకర్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతంలో అక్రమంగా భూములు కొల్లగొట్టారు. వాటిని భూభారతి ద్వారా ప్రభుత్వం తిరిగి తీసుకుంటుంది. అందుకే ఆయన భయాందోళనకు గురవుతున్నారు. కేసీఆర్ సూచన మేరకే ప్రభాకర్‌రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారు. 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని భారాస నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. భూభారతితో పేదల ఆస్తులను తిరిగి పేదలకు పంచుతాం. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలుస్తామని పగటి కలలు కంటున్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి కేసీఆర్ ఆత్మ. ఈ ప్రభుత్వంపై మొదటి నుంచి కుట్రలు జరుగుతున్నాయి. వెంటనే సీఎం అయిపోవాలని తండ్రి, కుమారుడు చూస్తున్నారు" అని పొంగులేటి వ్యాఖ్యానించారు.

కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలు.. కుట్రకోణంగా భావిస్తున్నాం: ఆది శ్రీనివాస్

భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖండించారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలనే యత్నాన్ని కుట్రకోణంగా భావిస్తున్నామన్నారు. ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరతామని చెప్పారు. కుట్రకోణం ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## భూముల అమ్మకంలో భారాసతో కాంగ్రెస్ పోటీ: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి


మొదటిపేజీ తరువాయి

హెచ్‌సీయూ అంశంలో తనపై కేసు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధమని తెలిపారు. అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టి చెట్లను నరికిన ప్రభుత్వాలను చూశామా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు తొందరేమీ లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికకు మరో వారం రోజుల సమయం పట్టే అవకాశముందని తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి ప్రతిపాదనల్లో తన పేరు లేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడులో ఎన్డీఏను పునరుద్ధరించామని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేత అని.. ఆయన అంశంపై అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు.

## పార్టీ మారుతున్నారా?.. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఏమన్నారంటే..

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ, సీనియర్ నేత జీవన్‌రెడ్డి స్పందించారు. అవన్నీ ఊహాగానాలేనని కొట్టిపారేశారు. జిల్లాలో దశాబ్దకాలం ఒంటరిగా పోరాటం చేశానన్నారు. కాంగ్రెస్ అంటే జీవన్‌రెడ్డి.. అనే విధంగా పార్టీ బలోపేతానికి కృషి చేశానని చెప్పారు. మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు.

"కాంగ్రెస్‌లో వీహెచ్ తర్వాత నేనే సీనియర్‌ను. జానారెడ్డి కూడా నాకంటే నాలుగేళ్ల తర్వాత వచ్చారు. పార్టీలో సీనియార్టీకి స్థానం ఏమిటనే బాధ నాలో ఉంది. కొందరు సీనియర్లు వారి అభిప్రాయాలతో మాట్లాడి ఉండొచ్చు"అని జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# వివక్షత లేని విద్యా విధానానికి పోరాడాలి

## - తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(సి) సరిత పిట్ల

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 15 :**
వివక్షత లేని విద్యా విధానానికి పోరాడాలని తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(సి) సరిత పిట్ల అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార ఇండియన్ ఐన్స్టీన్ , ఇండియన్ చేగువేరా గా పేరు గాంచిన అమరవీరుడు జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభను ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సరిత పిట్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జార్జిరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్ లలో, కాలేజీలో , మహిళా విద్యార్థుల పట్ల, పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల వివక్షతను, దాడులను, హాస్టల్లో, కాలేజీల్లో, నగరంలో ప్రజల మధ్య వివక్షతను కల్లారా చూసిన వ్యక్తి వాటికి వ్యతిరేకంగా పోరాడి వివక్షత లేని విద్య అందినప్పుడే సమాజం ఆరోగ్యకరమైనటువంటి సమాజం రూపుదిద్దుకుంటుందని పోరాడిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. ఒక్క కాలేజీలోనే కాకుండా హైదరాబాద్ నగరంలోనీ చాలా బస్తీల్లో ఉన్న ప్రజల ఇండ్లను గుండాలు కబ్జా చేయాలని చూస్తే తరిమికొట్టిన చరిత్ర



జార్జి రెడ్డి ది అన్నారు. జాతీయం అంతర్జాతీయ రాజకీయాలను ఎప్పటికప్పుడు పరిశోధన చేస్తూ చేగువేరా , భగత్ సింగ్ స్పూర్తి తో అటు చదువులో న్యూక్లియర్ ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించి, బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (%దీూ=జ%) లో ఉద్యోగం వచ్చిన వదులుకొని ఈ సమాజ మార్పు కోసం, విద్య విధానం మారాలని, శాస్త్ర విద్య కావాలని పోరాడని అన్నారు. విద్యలో కుల వివక్షత, మత వివక్షత , ఆర్థిక అసమానతలు పోవాలని , విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావాలని పోరాడిన వ్యక్తి జార్జ్ అని కొనియాడారు. సాంకేతిక రంగం నేడు వేగంగా అభివృద్ధి చెందుతూ ఉంటే నేటి పాలకులు మూఢనమ్మకాలు, జ్యోతిష్య శాస్త్రాలను పాఠ్యపుస్తకాలు చేర్చడానికి తహతహలాడుతున్నారని విమర్శించారు. విద్య వ్యవస్థను ఇంకా వందేళ్లు వెనుకకు నెట్టడానికి పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేయడానికి ఇలాంటి విధానాలను విద్యలో జోపించడానికి కుట్రలు చేస్తున్నారని దిన్ని విద్యార్థులు అర్థం చేసుకొని విద్యార్థి వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. సినిమా నటి, నటులకు, ఐపీఎల్ లో ఆడే క్రీడాకారులకు కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది అలాంటి వారిని కాదు మనం




తీసుకునేది , ఒక భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, జార్జిరెడ్డి, అంబేద్కర్, సావిత్రిబాయి పూలే లాంటి ఎంతో మంది మేధావులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మాజీ పి డి ఎస్ యూ నాయకులు జి.రమేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం అనేక పోరాటాల నిర్వహించి మెడికల్ కళాశాల, తెలంగాణ విశ్వవిద్యాలయం ఏర్పాటు మరియు అనేక సంక్షేమ హాస్టల్స్ సాధించుకోవడం జరిగిందని అన్నారు. మాజీ పి వై ఎల్ నాయకులు సాయిబాబా విద్యార్థులు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి , సమాజంలో ప్రతి విద్యార్థి ప్రశ్నించే విధంగా తయారవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్,జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్,జిల్లా నాయకులు నిఖిల్, హుస్సేన్,రాహుల్, మరియు నగర నాయకులు సాయికిరణ్, ప్రజాసంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కలుషిత నీరు తాగి 70 గొర్రెలు మృతి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 15 :**
కలుషిత నీరు తాగి 70 గొర్రెలు మృతి చెందాయి ఈ ఘటన ధర్పల్లి మండలం హొన్నాజీ పేట్ లో జరిగింది గొర్రెలు మృత్యువాత పడ్డ విషయం తెలుసుకున్న ధర్పల్లి తాహసిల్దార్ బి.మాలతి సంఘటనా స్థలానికి చేరుకొని చనిపోయిన గొర్లను పరిశీలించారు.మృత్యువాత పడ్డ గోర్లు హొన్నాజీపేట్ గ్రామానికి చెందిన కురుమ పెద్ద రాజయ్య మరియు కురుమ గంప పెద్ద రాజయ్యలవిగా గుర్తించామని సుమారు 70 గోర్లు మృత్యువాతపడగా వాటిని పంచనామ నిర్వహించారు.అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లిన గోర్లు కలుషితమైన నీరు తాగడం వల్లే మృతి చెంది ఉంటాయని అధికారులు అనుమానిస్తున్నారు

## అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 15 :**
అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్లను రైల్వే ఎస్సై సాయారెడ్డి మంగళవారం రైల్వే స్టేషన్ లోని పోలీస్ స్టేషన్ లో ఆవిష్కరించారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించనున్నట్లు ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ రావు, అగ్నిమాపక సిబ్బంది తెలింపారు. వన్ టౌన్ ఎస్సై మొగిలయ్య, ఏఎస్సై హమీద్ ఖాన్, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూభారతిలో అప్పీలు వ్యవస్థ



**జగిత్యాల (మన వెలుగు) ఏప్రిల్ 15 :**
భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా14 ఏప్రిల్ 2025 న ప్రారంభించిన భూ భారతి చట్టంలో అప్పీలు వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షుడు ,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ప్రజల సమాచారం కోసం తెలిపారు. తహశీల్దార్లు జారీ చేసే పాస్ పుస్తకాల్లో లేదా భూదార్ పై ప్రజాలకెవరికయిన అభ్యంతరాలుంటే రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీవో)కి అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టంలో సెక్షన్ 15,నిబంధన 14 ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించింది.ఆర్డీవో ఇచ్చిన తీర్పు పై అభ్యంతరాలుంటే జిల్లా కలెక్టర్ కు రెండో దశలో అప్పీలు చేసుకోవచ్చు.ఆర్డీవో చేసిన మ్యుటేషన్ల పై లేదా ఆర్డీవో చేసిన సాదాబైనామాల క్రమబద్ధీకరణపై ఎవరికయినా అభ్యంతరాలుంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకునేందుకు వీలుంది.కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరాలుంటే భూమి ట్రిబ్యునల్ లో అప్పీలు చేసుకోవచ్చు.ఇలా అప్పీలు చేసుకునేందుకు వ్యవస్థ ధరణి చట్టంలో అవకాశం లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.భాదితులు కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉండేది.ఈ ప్రధాన లోపాన్ని సవరిస్తూ భూ భారతి చట్టం లో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అప్పీలు వ్యవస్థ కు అవకాశం కల్పించినట్లు హరి ఆశోక్ కుమార్ వివరించారు.

# సన్నబియ్యంతో పేదల కడుపు తీపిని తీర్చిన కారణజన్ముడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) ఏప్రిల్ 15 :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ లెనిన్ నగర్ లో సన్నబియ్యం లబ్దిదారులు లక్ష్మమ్మ భాస్కర్ దళిత కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం లబ్ధిదారుని ఇంట్లో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలువేసి లక్ష్మమ్మ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం లబ్దిదారుని ఇంట్లో మధ్యాహన భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. గృహజ్యోతి పథకం ద్వారా నిరుపేదల ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.రైతు భరోసా ద్వారా రైతులకు12వేల పెట్టుబడి సహాయం. రైతులకు 2 లక్షల రుణమాఫీ. ప్రజా ప్రభుత్వ తొలి ఏడాదిలోనే 50 వేలకు పైన ప్రభుత్వ ఉద్యోగాలు.ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం.తెలంగాణ రైతంగానికి రక్షణ కవచంగా భూభారతి పథకం. పేద,మధ్యతరగతి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం.అణగారిన వర్గాల



అభ్యున్నతి కోసం ఎస్సి వర్గీకరణకు. బడుగు బలహీన వర్గాల భావితరాల భవిష్యత్తు కోసం బిసిలకు 42% రిజర్వేషన్.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 5 లక్షల వరకు ఆర్థిక సహాయం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు బిజెపి, బిఆర్ఎస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక,జిర్ణించుకోలేక ప్రజను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మన రాష్ట్రం సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, రాజిరెడ్డి, రామ్ నర్సయ్య, రామిరెడ్డి,శ్రీనివాస్, నాగరాజు, శ్రీదేవి, చంద్రవతి, లత, రవి, మధు, సంతోష్,సతీష్,లాల్ మహమ్మద్, రవీందర్ రెడ్డి, వెంకట్ రాజు, ఆనంద్, రవి చారి గార్లతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు



**ఇబ్రహీంపట్నం (మన వెలుగు) ఏప్రిల్ 15 :**



ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెట్ పల్లికి చెందిన జక్కం భూమేష్ మరియు అతని వద్ద పనిచేస్తున్న మఠంవాడ,మెట్ పల్లికి చెందిన చింతల సాయిలు ఇద్దరూ కలిసి ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ తీసుకొని ఇసుకను ఇబ్రహీంపట్నంలో దింపిరావడానికి వెళ్లగా రేగుంట-ఇబ్రహీంపట్నం కెనాల్ ప్రక్కన గల దారిలో ఇబ్రహీంపట్నం గ్రామ శివారులో భూమేష్ నడుపుతున్న ట్రాక్టర్ బోల్తా పడడంతో భూమేష్ ట్రాక్టర్ టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.సాయిలు కుడి కాలికి తీవ్రమైన రక్త గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం మెట్ పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య జక్కం మాధురి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు.

## ఇవిగో కేసీఆర్ ఆనవాళ్లు

### - బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 15 :**



పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ గారు సస్యశ్యామలంగా తీర్చిదిద్దారని చెప్పడానికి ఇదిగో ఆనవాళ్లు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బాన్సువాడ నియోజకవర్గ కేంద్రం సమీపంలో మంజీరా నదిపై నిర్మించిన చింతల నాగారం చెక్ డ్యాం ను ఆమె సందర్శించారు. మండు వేసవి లోనూ మత్తడి దుంకుతున్న ఈ చెక్ డ్యాం కేసీఆర్ తెలంగాణ ను పచ్చబడేయడానికి పడ్డ తపనను గుర్తు చేస్తుందన్నారు.
బాన్సువాడ నియోజకవర్గంలో మంజీరా నదిపై ఇలాంటి నాలుగు చెక్ డ్యాంలు నిర్మించి రైతులు వాన కోసం ఎదురు చూడకుండా పంటలు పండించుకునేలా కేసీఆర్ గారు చేశారన్నారు. ఈ ఒక్క చెక్ డ్యాం పై ఆధారపడి 1600 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని తెలిపారు.

# సమ్మె సన్నాహక సదస్సును జయప్రదం చేయండి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 15 :**
మే 20న దేశవ్యాప్త సార్వత్రిక కార్మిక సమ్మె జయప్రదం కోసం జిల్లాలోని కార్మిక సంఘాల జేఏసీ సమావేశం నగరంలోని కోటగల్లిలోని ఎన్.ఆర్ భవన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు ఏఐటియుసి, సిఐటియు, టీయుసీఐ జిల్లా కార్యదర్శులు ఎన్. దాసు,వై. ఓమయ్య,నూర్జహాన్,ఎం.సుధాకర్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ మూడవసారి అధికారాన్ని చేపట్టిన అనంతరం మరింత దూకుడుగా కార్మిక ప్రయోజనాలకు భంగం కలిగించే,పారిశ్రామిక వేత్తలకు ఊతమిచ్చే నాలుగు లేబర్ కోడ్ ల అమలుకు పూనుకుంటున్నాడన్నారు. కార్మికులకు చాలీచాలని జీతాలతో,పెరిగిపోతున్న ధరలతో జీవించడం కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్లకు అమ్మివేసే చర్యలను నిరసిస్తూ,పేదలకిచ్చే సంక్షేమ పథకాలను




ఎత్తివేసే కుట్రలను తిప్పికొట్టాలని,పారిశ్రామికవేత్తలకు కోట్లాది రూపాయల రాయితీలు, బ్యాంకులను లూటీ చేయడానికి అవకాశం కల్పించే మోడీ చర్యలను నిరసిస్తూ 2025 మే 20 నాడు జరిగే దేశవ్యాపిత కార్మిక ఉద్యోగ సార్వత్రిక సమ్మె"ను విజయవంతం చేయాలని ఏప్రిల్ 23 నాడు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరగబోయే సమ్మె సన్నాహక సదస్సు" ను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీయుసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ లో ప్లాస్టిక్ బియ్యం సరఫరా అనే ప్రచారం అవాస్తవం

**- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి**

**- అసత్య ప్రచారాలు చేసే వారిపై క్రిమినల్ కేసుల నమోదు**

**- సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారం పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా పౌర సరఫరాల అధికారి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్15 :**
రేషన్ షాపుల్లో పంపిణీ చేసే సన్న బియ్యం లో ప్లాస్టిక్ బియ్యం ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. గోదావరిఖని పెద్దపల్లి జిల్లా లోని తిలక్ నగర్ లో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని ఫేస్ బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలలో కొన్ని వీడియోలు ప్రచారం చేశారని, దీని పై స్పందించి జిల్లా పౌర సరఫరాల శాఖ స్పందించి తిలక్ నగర్ ప్రాంతంలోని ఎక్కడ ఎటువంటి ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని తప్పుడు ప్రచారం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిసినది.కావున ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో తప్పుడు వీడియోలను సామాజిక మాద్యాలలో ప్రచారం చేసినయెడల సంబంధిత అకౌంట్ హోల్డర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగును.సన్న బియ్యం పథకంపై ప్రజలలో ఆందోళన సృష్టించేలా తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశం

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 15 :**
నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 17న ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి బి. పి మధుసూదన్ రావు తెలిపారు.ఇట్టి ఉద్యోగ మేళాకు (యం .ఆర్.యఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ),కంపెనీ వారు ఈ క్రింది ఉద్యోగాల కోసం నియామకాలు చేపడుతారు.
ఉద్యోగాలు: (మ్యానుఫ్యాకరింగ్ ఇక్యూటివ్స్), (మెషిన్ ఆపరేటర్)
అర్హతలు: 9వ తరగతి పాస్,10వ తరగతి ఫెయిల్, ఐటీఐ పాస్ లేదా ఫెయిల్
జాబ్ లొకేషన్: (సదాశివ్ పేట్ ,సంగారెడ్డి డిస్ట్రిక్ట్ - హైదరాబాద్ దగ్గరా )ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయం , శివాజీ నగర్, నిజామాబాదు నందు 17-04-2025 నాడు ఉద్యోగ మేళ ఉదయం 10.30 గం'ల నుండి మధ్యాహ్నం లోపల పాల్గొనగలరు. ఇతర వివరాలకు 9948748428, 6305743423, 77022 59070 ఫోన్ ద్వారా సంప్రదించగలరు. అభ్యర్థులు తమ బయో డేటా, ఆదరికార్డు,10వ తరగతి మెమో, ఫోటో తీసుకురాగలరు.

# ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు ఏపీ కేబినెట్ ఆమోదం



**రూ.617 కోట్లు - అసెంబ్లీ భవన నిర్మాణానికి ఆమోదం**
**రూ.786 కోట్లు - హైకోర్టు భవన నిర్మాణానికి ఆమోదం**
**ఎల్1 బిడ్డర్‌కు పనుల అప్పగింత**
**క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థ ఏర్పాటుకు ఆమోదం**
**వరద నిర్వహణ కోసం ప్రత్యేక వ్యవస్థలు పట్టణాల్లో ఏర్పాటు**

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఏపీ కేబినెట్ సమావేశం (%ూౄా ఝుఎఱఅవ్ వీవవ్ఱఅస్త్ర%) ముగిసింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగించాలని నిర్ణయించింది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటును ఆమోదించింది. పట్టణ ప్రాంతాల్లో వరద నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

విశాఖలోని ఐటీహిల్ -3 పైన టీసీఎస్‌కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం.

ఉరుస క్లస్టర్‌కు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయింపు బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా పవర్ కన్సార్టియమ్‌కు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం.

30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం

వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ప్లాట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

త్వరలోనే డిఎస్సీ నోటిఫికేషన్

మంత్రివర్గ నిర్ణయాలను నిమ్మల రామానాయుడు మీడియాకు వివరించారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 26న మత్స్యకార భరోసా సాయం కింద లబ్ధిదారులకు రూ.20వేలు పంపిణీ చేస్తామన్నారు. " రాష్ట్రంలో టీసీఎస్ విస్తరణకు భూమి కేటాయించాలని నిర్ణయించాం. ఐటీని విస్తరించేందుకు మంత్రి లోకేశ్ ప్రయత్నిస్తున్నారు. భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం. గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రికి ఉచితంగా భూమి ఇవ్వాలని నిర్ణయించాం. గ్రేహౌండ్స్ విభాగానికి కొత్తవలసలో భూమి కేటాయిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా మంచి రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజలకు సామాజిక న్యాయం జరిగింది" అని నిమ్మల రామానాయుడు తెలిపారు.

### రోస్టర్ అమలుకు కేబినెట్ నిర్ణయం: డోలా బాల వీరాంజనేయ స్వామి

ఎస్సీ ఉపవర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఎస్సీ ఉపవర్గీకరణలో 200 పాయింట్ల రోస్టర్ అమలుకు కేబినెట్ నిర్ణయం తీసుకుందని చెప్పారు. "విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ఫలాలు సమానంగా అందేలా చర్యలు తీసుకుంటాం. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం రిజర్వేషన్ రానుంది. గ్రూప్-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం రిజర్వేషన్ అమలు కానుంది. గ్రూప్-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ వర్తించనుంది. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుంది" అని తెలిపారు.

### మతకలహాలు సృష్టించాలని కుట్ర: హోం మంత్రి అనిత

రాష్ట్రంలో మతకలహాలు సృష్టించాలని కుట్రలు చేస్తున్నారని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు అనేక కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. తితిదే ఛైర్మన్‌గా పని చేసిన వ్యక్తి చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. తితిదేపై బురద జల్లి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైకాపా నేత భూమన కరుణాకర్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. తితిదేపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఈవో శ్యామలరావు కూడా చెప్పారు. పాస్టర్ ప్రవీణ్ అంశంపై కొందరు కుట్రలు పన్ని ఆరోపణలు చేశారు. సీసీటీవీ ఫుటేజీలను బయటపెట్టేసరికి నోళ్లు మూసుకున్నారు" అని అనిత అన్నారు.

## 'ఆంధ్రా టు ఆంధ్రా అంత దూరమా?..

**ఇదీ విశాఖ విమాన ప్రయాణికుల దుస్థితి!:**



విశాఖ నుంచి అమరావతికి చేరాలంటే చుట్టూ తిరిగి వెళ్లాల్సి రావడం బాధాకరమని తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు తనకు స్వయంగా ఎదురైన అనుభవాన్ని ఆయన 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. 'ఉదయం 8గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు వచ్చిన నేను విమానంలో హైదరాబాద్ విమానాశ్రయానికి చేరి అక్కడి నుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరంలో దిగేసరికి మధ్యాహ్నం ఒంటిగంట అయ్యింది. సీఎం చంద్రబాబు గారితో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయల్దేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు సైతం నాలాగే హైదరాబాద్ మీదుగా విజయవాడకు చేరుకున్నారు. విశాఖ-విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది. దురదృష్టవశాత్తు ఈరోజు మంగళవారం కావడంతో వందేభారత్ రైలు కూడా లేకపోవడంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చింది. ఇదీ విశాఖ విమాన ప్రయాణికుల దుస్థితి" అని పేర్కొన్నారు.

**విశాఖ నుంచి కీలక విమాన సర్వీసులు రద్దు**

అలాగే, తన ట్వీట్‌ను సీఎం చంద్రబాబు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ట్యాగ్ చేశారు. దీంతో పాటు తాను రెండు విమానాల్లో ప్రయాణించేందుకు తీసుకున్న టికెట్లను సైతం గంటా షేర్ చేశారు.

## ఏపీలో కొత్తగా 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు

అమరావతి: ఏపీలో కొత్తగా 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను సృష్టిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 1,136 ఎస్జీటీ, 1,124 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (డీఎస్సీ) ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆటిజం సహా మానసిక వైకల్యం కలిగిన వారికి విద్యను బోధించేలా ఈ ప్రత్యేక ఉపాధ్యాయులను భర్తీ చేయాల్సిందిగా పేర్కొంటూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

## వైకాపా నేత భూమన కరుణాకర్‌రెడ్డిపై చర్యలకు సిద్ధమైన తితిదే



తిరుమల: వైకాపా నేత భూమన కరుణాకర్ రెడ్డిపై తితిదే చర్యలకు సిద్ధమైంది. ఎస్వీ గోశాలలో గోవుల మృతిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయనపై ధర్మకర్తల మండలి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు తితిదే బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఎస్వీ గోశాలలో 100 గోవులు మరణించాయని.. పవిత్రమైన గోశాలను గోవధ శాలగా మార్చారంటూ కరుణాకర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని భాను ప్రకాష్ రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిరాధార ఆరోపణలు చేసిన ఆయనపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా భానుప్రకాశ్ మీడియాతో మాట్లాడారు. "భక్తుల మనోభావాలు దెబ్బతినేలా భూమన కరుణాకర్ రెడ్డి వ్యవహరించారు. ఎస్వీ గోశాలపై అసత్య ప్రచారం చేశారు. వైకాపా హయాంలో జరిగిన అక్రమాలను ఆధారాలతో సహా బయట పెట్టాం. కరుణాకర్ రెడ్డి మాత్రం నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పెద్ద సంఖ్యలో గోవులు చనిపోయాయి. వైకాపా హయాంలో పురుగులు పట్టిన ఆహారాన్ని గోవులకు పెట్టారు. గోవిందుడు, గోవులతో ఆటలు వద్దని వైకాపా నేతలను హెచ్చరిస్తున్నాం. తితిదేలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోంది " అని పేర్కొన్నారు.

## ఉదయ్‌కుమార్‌రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ

**మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు లో నిందితుడు గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.**



దిల్లీ: మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు లో నిందితుడు గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై విచారణ చేపట్టింది. వివేకా హత్య కేసులో గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి పాత్రపై సీజేఐ ప్రశ్నించారు.

హత్య తర్వాత గాయాలు కనపడకుండా కట్లు కట్టి తప్పుడు ప్రచారం చేసిన వారిలో ఉదయ్‌కుమార్‌రెడ్డి ఒకరని సునీత తరఫు న్యాయవాదులు తెలిపారు. గుండెపోటుగా చిత్రీకరించిన వారిలోనూ నిందితుడు ఉన్నాడని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఉదయ్‌కుమార్‌రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. గతంలో దాఖలైన ఎంపీ అవినాష్‌రెడ్డి సహా మిగతా నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లకు జత చేసి దీన్ని విచారిస్తామని సీజేఐ ధర్మాసనం తెలిపింది.

## ముర్షిదాబాద్ హింసలో బంగ్లాదేశీయుల ప్రమేయం..?

కోల్‌కతా: వక్ఫ్ (సవరణ) చట్టం అమలుకు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్‌లో నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. ముర్షిదాబాద్‌లో హింసాత్మక పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. వీటిని అదుపు చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. అయితే.. దీని వెనక పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌కు చెందిన వారి ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

రాష్ట్రంలోని జాతీయ రహదారి 12పై ఒక వర్గానికి చెందిన సమూహం పోలీసులపై రాళ్లదాడికి ప్రయత్నించగా.. మరోవైపు, ధూలియన్, షంషేర్‌గంజ్, సుతీల్లో కొందరు విధ్వంసానికి పాల్పడ్డారు. అయితే.. ఈ ప్రాంతం అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలో ఉండడంతో ఇతర ప్రాంతాలు లేదా పొరుగు దేశం బంగ్లాదేశ్‌కు చెందిన ఎవరైనా రాష్ట్రంలోకి ప్రవేశించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు మీడియా కథనాలు ప్రచురించింది.

రాళ్ల దాడి చేసిన వారు ఎక్కువగా 20 ఏళ్ల లోపు వారేనని ఎమ్మెల్యే మనిరుల్ ఇస్లాం మీడియాకు తెలిపారు. కానీ, తానెప్పుడూ వారిని చూడలేదని పేర్కొన్నారు. "అల్లర్లు జరుగుతున్న ప్రాంతం సరిహద్దుకు సమీపంలో ఉంటుంది. కాబట్టి, అస్థిర పరిస్థితుల దృష్ట్యా ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణిస్తున్నాం. బయటి వ్యక్తులు ఈ ప్రాంతంలోకి ప్రవేశించారనడంలో ఎలాంటి సందేహం లేదు. అది ఇతర జిల్లా లేదా పొరుగు దేశం నుంచి అయిన కావొచ్చు. ఈ అంశంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. త్వరలోనే వాస్తవాలేంటో బయటపెడతాం" అని ఒక సీనియర్ పోలీసు అధికారి పేర్కొన్నారు.



ఉగ్రవాద సంస్థలు యువకులను ఈ హింసలో భాగం చేశాయని కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు మీడియాకు సమాచారం అందించాయి. జాతీయ భద్రతకు సంబంధించిన అంశం కావడంతో పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపాయి. కాగా.. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా ముర్షిదాబాద్‌లో గత వారం నుంచి నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. నిరసనలు ఉద్రిక్తతగా మారడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు సహా పలువురికి గాయాలయ్యాయి. ఈ కేసులో ఇప్పటి వరకు 200 మందికి పైగా అరెస్టు చేశారు.

## మ్యాన్ హోల్ క్లీనింగ్‌కు రోబోలు.. 'మహా' సర్కారు ప్రయత్నం




ముంబయి: మురుగు శుభ్రం చేసేందుకు వెళ్లి మ్యాన్‌హోల్‌లో కార్మికులు ప్రాణాలు కోల్పోయిన వార్తలు తరచూ చూస్తున్నాం. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఆలోచన చేసింది. కార్మికుల ఆరోగ్య పరిస్థితిని దృష్టి ఉంచుకుని రోబోలను రంగంలోకి దింపేందుకు యోచిస్తోంది. అందుకు 100 రోబోలను కొనుగోలు చేసేందుకు ప్రణాళిక చేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి సంజయ్ శిర్సత్ మీడియాకు వెల్లడించారు.

పారిశుద్ధ్య కార్మికుల మరణాలను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందంటూ ఇటీవల విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే పారిశుద్ధ్య పనులపై కేంద్ర సామాజిక, సాధికారత మంత్రిత్వ శాఖ ఆడిట్ నిర్వహించింది. ముంబయి, పుణే, పర్భానీ, సతార...తదితర ప్రాంతాల్లో ఆడిట్ చేయగా.. కార్మికులను రక్షించడంలో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు విఫలమయ్యారని తేలింది. 2021-24 మధ్య 18 మంది ప్రాణాలు కోల్పోయారని వెల్లడైంది.

సర్వే చేసిన ప్రాంతాల్లో భద్రతా ప్రోటోకాల్, రక్షణ గేర్, అత్యవసర ప్రతిస్పందన విధానాలు అవసరమైనంత లేవని ఆడిట్‌లో తేలింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం తాజా ప్రకటన చేసింది. "మ్యాన్‌హోల్స్‌ను శుభ్రం చేసేందుకు 27 మున్సిపల్ కార్పొరేషన్లకు 100 రోబోలను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం మ్యాన్యువల్‌గా పనులు కొనసాగుతున్నాయి. దేశీయంగా తయారైన రోబోలు ఇందులో ఉపయోగిస్తున్నాం. వీటి సామర్థ్యం కూడా ఎక్కువే. మురుగును శుభ్రం చేయడంతో పాటు.. వ్యర్థాలను వేరు చేస్తాయి. తొలుత ఛత్రపతి శంభాజీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కొత్త రోబోలతో కొన్ని రోజుల పాటు ట్రయల్ జరుగుతుంది. ఫలితాలు బాగుంటే.. అన్ని చోట్ల రోబోలను రంగంలోకి దింపుతాం" అని సంజయ్ శిర్సత్ పేర్కొన్నారు.

# విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా రామరామ సాంగ్




టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి కాంపౌండ్ నుంచి వస్తోన్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఇటీవలే ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రమ రామను విడుదల చేశారని తెలిసిందే. ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ పాట యూట్యూబ్‌లో నంబర్ 1 ప్లేస్‌లో –టె–ండింగ్ అవుతోంది. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజ్ చేయగా.. శంకర్ మహదేవన్, ఐరా ఉడుపి, లిప్సికా భాష్యం పాడారు. రామ రామ సాంగ్ విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని తాజా వార్త చెప్పకనే చెబుతోంది. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ చేసిన విశ్వంభర – టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయనుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

# ‘ధైరా’లో ఈ ఇద్దరూ

బాలీవుడ్ అందాల కథానాయిక కరీనాకపూర్, ప్రముఖ మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ జంటగా ప్రముఖ దర్శకురాలు మేఘనా గుల్జార్ ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దీనికి ‘దైరా’ అనే పేరుని ఖరారు చేసింది చిత్రబృందం. ఈ విషయాన్ని సోమవారం ప్రకటిస్తూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్‌ను పంచుకుంది కరీనా. “నేనెప్పుడూ దర్శకుల నటినే. ఇప్పుడు అత్యుత్తమ దర్శకులలో ఒకరైన మేఘనా గుల్జార్ ప్రాజెక్టులో భాగం కావడం సంతోషంగా ఉంది. మేఘన పనికి నేను అభిమానిని, ఆమె దర్శకత్వంలో నటించాలనేది నా కల” అంటూ వ్యాఖ్యలను జోడించారు. జంగ్లీ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. నేటి సమాజంలోని పరిస్థితులకు అద్దంపట్టే కథా నేపథ్యంలో రూపొందనున్న చిత్రమిది. శరవేగంగా స్క్రిప్ట్ పనులు పూర్తి చేసుకుంటున్న ఈ సినిమా త్వరలో చిత్రీకరణను ప్రారంభించుకోనున్నట్లు సమాచారం.





# సల్మాన్‌ను బెదిరించింది ఓ మానసిక రోగి..!



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ కు తాజాగా మరోసారి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితుడిని పోలీసులు గుర్తించారు. గుజరాత్‌లోని వడోదర జిల్లాకు చెందిన వ్యక్తే సల్మాన్‌ను బెదిరిస్తూ సందేశం పంపినట్లు చెప్పారు. అతడు మానసిక రోగి అని తెలిపారు. ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నట్లు వివరించారు. సల్మాన్‌కు సోమవారం బెదిరింపులు వచ్చిన అనంతరం ముంబయి పోలీసులు బృందాలుగా ఏర్పడి విచారణ చేపట్టారు. ఆ సందేశం పంపింది గుజరాత్‌కు చెందిన 26 ఏళ్ల వ్యక్తి అని గుర్తించారు. అతడికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.సోమవారం సల్మాన్‌ను బెదిరిస్తూ వర్లీ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌కు ఒక వాట్సాప్ సందేశం వచ్చింది. ఆయన ఇంట్లోకి చొరబడి కాల్పులు జరుపుతామని, లేదంటే కారులో బాంబు పెట్టి పేల్చేస్తామని అందులోని సారాంశం. ఈ సందేశం గురించి తెలుసుకున్న ముంబయి పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. సల్మాన్‌ఖాన్‌కు ఇలా బెదిరింపులు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ఆయనకు బెదిరింపులు వచ్చాయి. గతేడాది సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే.

# జనాలతో ఉంటే అర్జున్.. మృగాలతో ఉంటే సర్కార్

“రేసీ థ్రిల్లర్ సినిమా…‘హిట్ 3’ ఈ తరహా కథల్ని ఆస్వాదించే ప్రేక్షకులు తెలుగులో సరికొత్త థియేట్రికల్ అనుభూతిని పొందుతారు” అన్నారు నాని . ఆయన కథానాయకుడిగా… శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ‘హిట్: ది థర్డ్ కేస్’. శ్రీనిధి శెట్టి కథానాయిక. యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్‌పోస్టర్ సినిమా పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సోమవారం విశాఖపట్నంలో ట్రైలర్‌ని విడుదల చేశారు . నాని ఇందులో అర్జున్ సర్కార్ అనే శక్తిమంతమైన పోలీసు అధికారిగా నటిస్తున్న విషయం తెలిసిందే. ‘జనాల మధ్యలో ఉంటే అర్జున్… మృగాల మధ్య ఉంటే సర్కార్… ’ అంటూ సాగే సంభాషణ ట్రైలర్‌కి ఆకర్షణగా నిలిచింది. హైదరాబాద్‌లో చిత్రబృందం విలేకర్ల సమావేశం నిర్వహించింది. నాని మాట్లాడుతూ “ఇందులో అర్జున్ సర్కార్ చర్యలు చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు పూనకాలు వస్తాయి” అన్నారు. ట్రైలర్‌లో చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం గురించి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ… “ఈ కథకి, చాగంటి చెప్పిన ప్రవచనాలకు చాలా కనెక్షన్ ఉంది. ఈ సినిమాకోసం చాగంటి ప్రత్యేకంగా చెప్పిన ప్రవచనం అది”అన్నారు. దర్శకుడు శైలేష్ కొలను మాట్లాడుతూ “ధర్మం కోసం నిలబడిన వ్యక్తి ఎంత దూరం వెళ్లాడనేది ఇందులో చూస్తారు”

# కథ కోసం నానా తంటాలు పడతా: నాగ్ అశ్విన్




’కల్కి’లో ప్రతి సన్నివేశానికి బ్యాక్‌గ్రౌండ్‌లో ఎంతో వర్క్ చేశాం. తెరపై చూశాక అది ఫైటింగ్ సీన్ అంటారు. కానీ, దాని వెనక ఎంతో కష్టం ఉంటుందని దర్శకుడిగా తన అనుభవాలను పంచుకున్నారు నాగ్ అశ్విన్. తాజాగా కాలేజ్ స్టూడెంట్స్‌తో ముచ్చటించిన ఆయన ఇండస్ట్రీలో తన అనుభవాలను పంచుకున్నారు. వారితో కొన్ని ఆసక్తికర విషయాలను చెప్పారు. చేసే పని ఏదైనా వందశాతం కష్టపడాలి. షార్ట్ ఫిల్మ్, సినిమా ఏదైనా ఇదే చివరిది అని భావించి తీయాలి. నేను బుక్స్ బాగా చదువుతాను. సినిమాల కంటే పుస్తకాలు మనపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. పరిశ్రమలో కొనసాగాలంటే పుస్తకాలు చదవడం కూడా ముఖ్యమే. మనం అనుకున్న కథను ప్రేక్షకులకు అర్థం అయ్యేలా రాయగలగాలి. ఒక సామాన్య కథను కూడా ఆసక్తిగా రాయాలి. ఆ సినిమా వెనక నా ఒక్కడి కష్టం మాత్రమే లేదు. అది ఒక టీమ్ కష్టం. టీమ్‌లోని అందరి సలహాలు వింటాను. చిన్నప్పటి నుంచి మహాభారతం గురించి తెలుసు. దాని ఆధారంగా సినిమా తీయాలంటే కొంచెం భయపడ్డానని చెప్పారు. నేను కొన్ని ప్రాజెక్ట్‌లకు ఎడిటర్‌గా కూడా వర్క్ చేశాను. సినిమా బాగా రావడానికి ఎడిటింగ్ ప్రధానం. మొదట స్టోరీ రాసుకుంటాను. అందులోని పాత్రల ఆధారంగా నటీనటులను ఎంపిక చేసుకుంటాను. కల్కిలో పాత్రలు రాసిన తర్వాత మొదట అమితాబ్ బచ్చన్‌ను, తర్వాత ప్రభాస్‌ను సెలక్ట్ చేసుకున్నాను. ది నేను డైరెక్ట్ చేస్తే బాగుండేది అని ఏ సినిమాకు అనిపించలేదు. కానీ, ’ఖలేజా ’డియర్ కామ్రేడ్’ సినిమాలను నేను ఎడిట్ చేసి ఉంటే బాగుండేది అనిపించింది. నాకు కామెడీ సినిమాలు అంటే ఇష్టం. ముఖ్యంగా జంధ్యాల సినిమాలు నచ్చుతాయి. నేను ఏదైనా రాసుకున్న తర్వాత రెండు నెలలకు అదే ఐడియా వేరే సినిమా –ట్రైలర్‌లో కనిపిస్తుంది. దీంతో దాన్ని పక్కన పెట్టాల్సి వస్తుంది. 2008లో ఒక కథ రాసుకున్నాను. జ్ఞాపకాలు, కలలు ఈ రెండు అంశాలతో రాశాను. ఇదే కాన్సెప్ట్‌తో వచ్చిన హాలీవుడ్ సినిమా ’ఇన్‌సెప్షన్’ ట్రైలర్ చూశాక వారం రోజులు డిప్రెషన్‌లోకి వెళ్లాను. ఎంతో కష్టపడి కొత్తగా ఒక కథను రాస్తే గుర్తించే వారికంటే.. గతంలో వచ్చిన లవ్‌స్టోరీనే మరోసారి తెరకెక్కిస్తే దాని గురించి మాట్లాడేవారు ఎక్కువమంది ఉంటారు. అందుకే ఎప్పుడూ కొత్తగా రాసుకోవాలి. ఎక్కడా రాని పాయింట్ గురించి సినిమాలు తీయాలని అన్నారు.

# గుడ్ బ్యాడ్ అగ్లీలో ఇళయారాజా పాటలు రీమిక్స్

## మైత్రీ మూవీ మేకర్స్‌కు రాజా నోటీసులు



టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కు ప్రముఖ సంగీత దర్శకులు ఇళయరాజా నోటీసులు పంపారు. తెలుగులో అగ్రగామి సంస్థగా సినిమాలు రూపొందిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాతో తమిళ సినిమా పరిశ్రమలో అడుగుపెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ హీరోగా యంగ్ డైరెక్టర్ ఆదిక్ దర్శకత్వంలో భారీ బడ్జెట్ పై ఏఇ÷ఖ సినిమాను నిర్మించారు. ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బెస్టర్ హిట్ టాక్ తెచ్చుకుని రికార్డ్ స్థాయి కలెక్షన్స్ రాబడుతోంది. అయితే ఈ సినిమాలో కొన్ని సీన్స్ లో ఒకప్పటి తమిళ్ సినిమాలలోని ఇళయరాజా సంగీతం అందించిన సాంగ్స్ ను గుడ్ బ్యాడ్ అగ్లీలో వారిని రీమిక్స్ చేసి ఉపయోగించారు. ఆ సదరు సీన్స్ థియేటర్స్ లో ఫ్యాన్స్ ఆ సాంగ్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. అందుకు సంబందించి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే తన పాటను అనధికారికంగా వాడుకోవటం పై ఇళయరాజా ఆగ్రహం వ్యక్తం చేసారు. సినిమాలో తన పాటలు వాడడం పై నోటీ–సులు ఇచ్చారు ఇళయరాజా. నష్టపరిహారం కింద తనకు ఐదు కోట్ల రూపాయలు చెల్లించాలంటూ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ కు నోటీ–సులు పంపారు ఇళయరాజా. అదే విధంగా గుడ్ బ్యాడ్ అగ్లీలోని మూడు పాటలను వెంటనే నిలిపివేయాలని మరియు 7 రోజుల్లోగా చిత్ర బృందం బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఇళయరాజా డిమాండ్ చేసారు. మరి ఇప్పుడు మైత్రి మూవీ మేకర్స్ ఈ నోటిసులపై ఎలా స్పందిస్తారో చూడాలి.

# కథను నమ్మితే... ఇక రంగంలోకి దిగిపోతా



నటుడు విజయ్ సేతుపతి స్పష్టీకరణ

విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందించనున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. పూరి ఫామ్‌లో లేరని ఆయన స్క్రిప్ట్‌ను ఎందుకు ఎంచుకున్నారంటూ విజయ్ సేతుపతిని ట్యాగ్ చేస్తూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా దీనిపై ఈ హీరో స్పందించారు. దీనికి తనదైన శైలిలో సమాధానమిచ్చారు.పూరి జగన్నాథ్‌తో నేను చేయనున్న సినిమా షూటింగ్ జూన్‌లో ప్రారంభం అవుతుంది. గతంలో వారు చేసిన సినిమాల ఫలితాల ఆధారంగా దర్శకులను జడ్జ్ చేయను. స్క్రిప్ట్ నచ్చితే సినిమా చేస్తాను. పూరి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. అందుకే అంగీకరించాను. ఇలాంటి కథ ఇప్పటివరకూ చేయలేదు. నేను ఎప్పుడూ కొత్త వాటికి ప్రాధాన్యం ఇస్తాను. గతంలో చేసిన స్టోరీలు రిపీట్ కాకుండా చూసుకుంటాను. ఈ సినిమాలో టబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆమె గొప్ప నటి. టాలెంటెడ్ కోస్టార్. గతంలో ఎప్పుడూ ఆమెతో కలిసి స్క్రీన్ పంచుకోలేదు. ఈ సినిమాలో ఆమెతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. విజయ్ సేతుపతి: నేను ఇప్పటివరకూ చేసిన చిత్రాల్లో ’మహారాజ’ నాకు ప్రత్యేకమైనది. అందులోని పాత్ర కష్టమైనది. పిల్లలపై జరుగుతోన్న అఘాయిత్యాలకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఉన్నాయి. వాటిలో నటించేటప్పుడు వణికిపోయాను. ’సూపర్ డీలక్స్, ’ఉప్పెన’లోని పాత్రలు కూడా కష్టమైనవే. కానీ ’మహారాజ’ నా హృదయాన్ని హత్తుకుంది. ఎందుకంటే నేను నిజజీవితంలోనూ ఒక కుమార్తెకు తండ్రినే కదా. నేను బలమైన సందేశం ఉన్న సినిమాలు ఎంచుకుంటాను. అదే నా బలం. పూర్తిగా వినోదాత్మక చిత్రాలలో నటించకూడదని కాదు.. వినోదంతో పాటు సందేశం కూడా ఉండాలి. పూరి సినిమాతో పాటు– మరో రెండు తమిళ ప్రాజెక్ట్‌లు చేస్తున్నాను. మిస్కిన్ దర్శకత్వంలో ’ట్రైన్’ చిత్రంలో నటిస్తున్నాను. ఇది యాక్షన్ చిత్రం. దీనితో పాటు మరో మర్డర్ మిస్టరీలో నటిస్తున్నాను.